

# నిర్దోషి

★

రచన: "ప్రవీణ్ సుశ్రీ"

(గత సంచిక తరువాయి)

"అబ్బా! మీకు నూరేళ్ళునిండాయవ్", భుజం తట్టుతూ శంకరం అన్నాడు.

"అబ్బా! ఎందుకండీ! చైనావాళ్ళతో మనవాళ్ళ చలిలో చస్తున్నట్లు!... ఈ చలికాలంలో!... కాదు! ఈ కలికాలంలో వద్దండీ!... వద్దు! యీ యాభై చాలు వ్యంగం వుట్టిపడేట్టుగా అన్నాడు విశ్వనాథం.

ఇంతలో సర్వరు రెండుకాఫీలు పట్టుకరాగా! ఆ రెండూ చెరి ఒకరిముందు పెట్టి శంకరం మరలా ఇంకో కాఫీకి ఆర్డరు ఇచ్చాడు. ఆ పెద్దమనిషి వీళ్ళ సంభాషణకు లేనిపోని నవ్వు పెదాలమీదుగా తెచ్చుకుంటూ! "వీళ్ళిద్దరూ ఈ రోజునన్నా భరతం పట్టారే" అని మనస్సులో నిందించుకుంటూ! వాళ్ళిద్దరి వైపూ చూస్తున్నాడు.

"కాఫీ! తీస్కోండి! చల్లారుతున్నె" అని శంకరు అనగానే ఆ పెద్ద మనిషి పెదాలకందించాడు...విశ్వనాథం కప్పును.

"అబ్బ! మన ప్రొప్రయిటర్ జిడ్డు ఆముదం మొఖం లాగే వుంది కాఫీ!" మెల్లిగానే అన్నాడు.

"ఏమండీ! వాళ్ళు ఎలావుంటారు? మరలా ఇందాకటి విషయం ఎత్తి అడిగాడు శంకరం.

ఆ పెద్దమనిషికి తాగుతూంది తనకపుడు కాఫీలా లేదు. నిజంగా విశ్వనాథం అన్నట్టుగానే వంటాముదం త్రాగుతూన్నట్టుగానే వుంది ఓ గుటక వేశాడు తాపీగా! నీళ్ళునమిలాడు "ఏమిటండీ! ఎవరివిషయం?" విశ్వనాథం గ్లాసుక్రింద పెట్టూఅన్నాడు. ఇంతలో సర్వరు కాఫీ తీసుకవచ్చాడు. శంకర్రావు ఓ గుటక వేశాడు. శంకర్రావు అపుడు విషయమంతా విశ్వనాథానికి చెప్పాడు.

విషయమంతా వివరంగా గ్రహించిన విశ్వనాథం నవ్వి ఏమండీ! మీపేరేమిటో గానీ! నిజంగా అది మావాడిదే నండీ! నా దానిదో బాటే దాన్ని నేనే కొనుక్కొనివచ్చా! ఆ ఎంతకిచ్చానో! చెప్తే అంత మీకు మేమిస్తాం! కావాలంటే! ఆ హోటలు మేనేజరు గారికి గూడా తెలును! అన్నాడు.

ఆ పెద్దమనిషి ఏమనుకున్నాడో ఏమో! తనకు అమ్మిన ఆ ఇద్దరి పిల్లలగుర్తులు చెప్పాడు వారికి, ఆపోలికల్ని బట్టి ఆ ఇద్దరూ "గిరి" "నీలకంఠం" అని సులువుగా పోల్చుకోగలిగేరు అయినా ఇంకా అనుమానం ఎక్కడో దాగి వుంది.

"ఏమండీ! ఆ యిద్దరు పిల్లలూ మావాళ్ళే, కావాలంటే వాళ్ళను మీకు తీసుకవచ్చి చూపుతాం"

వీళ్ళ సంభాషణ ఆవరకంతా వింటూన్న హోటలు యజమాని దగ్గరకువచ్చి, "అవునండీ! ఈ వాచీవారిది నేనూ దీన్ని కొందామనుకున్నా. గానీ వీరు అమ్మనన్నారు." అని చెప్పాడు.

దాంతో ఎక్కడిలేని ధైర్యం వీరిద్దరికీ! ఎక్కడలేని అసూయ, కోపం! ద్వేషం నిరుత్సాహం అన్నీ కలిగాయి ఒక్కసారిగా ఆ పెద్దమనిషికి.

"అబ్బే అక్కర్లేదులెండి! మీరు పెద్దమనుషులు అబద్ధాలాడుతారా? అయినా వూరికేనే ఇమ్మనడంలేదుగా కిమ్మత్తుగానేనయ్యో? అయినా గుర్తులేమున్నా చెప్పగలరా?" శంకరం విశ్వనాథం పగిలిన గుర్తు చినుగు గుర్తూ చెప్పాడు.

ఆ పెద్దమనిషి మాట్లాడకుండా ఆవాచీ తీసి శంకర్రావుచేతిలో పెట్టి దాని వెల పుచ్చుకుని సంతోషంతో వెళ్ళిపోయాడు అక్కడినుంచి.

ఇంటికి చేరుకున్న శంకరం "గిరీ!" అని పెంకు వద్దరిల్లేలా అరిచేశాడు.

"అబ్బా! ఏమిటండీ గోల! వాడు చదువుకుంటుంటే"! అంది శాంతం.

నా ప్రభుద్దుడు! ముద్దులగిరి! చదువుకుంటున్నాడా! పాపం! ఆ దొంగ వెధవకు అదిగూడానా.

వాడేం! చేశాడో తెలుసా?"

ఏం! చేశాడేమిటి? చెప్పకండా ఎలా తెలుస్తూంది? "అన్నం తినబోతూ! కూరరుచి అడగడం దేనికి? కాసేపటికి నీవే తెలుసుకుంటావుగా!" ఒరేయ్! గిరీ! మరలా పెద్దగా అరిచాడు మూలనున్న బెత్తం అందుకుని, శాంతమ్మకిదంతా అనూచితంగానే అయ్యింది.

నాన్నగారు బజారునుండి రావడం కిటికీలోంచి చూసే చదువు సాగించిన గిరి పుస్తకాన్నక్కడ వదిలి వచ్చాడు.

చేతిలో గర్వంగా వూగుతూన్న బెత్తం చింత నిప్పులు చెరుగుతూన్న అతనికళ్ళు, చూస్తే గిరికి అంతా అస్పష్టంగా అనూహ్యంగా అవ్యంజతంగానే అయ్యింది అంతేకాదు భయోద్వేగం కూడా అయ్యింది కాస్త.

"ఏమింటండీ! ఏక్కు, ఏక్కు మంటూనే అన్నాడు. "ఏమిటూ! దొంగవెధవా? ఇలారా!" ఒరేయ్ నా వాచీ! అమ్మింది నీవూ, ఆ నీలకంఠంగాడు కదూ! అబద్ధం చెప్పకండా! నిజంచెప్పు?" వచ్చిన వాడిరెక్క పట్టుకుని గుంజుతూ అడిగాడు.

గిరికి పై ప్రాణాలు పైపైనే అనంత విశ్వంలోనే కలిసి, కరిగి పొయ్యాయ్! కాళ్ళు! చేతులూ! వాటంతటవే వణకడం ప్రారంభించాయ్!

గుడ్లు తేలవేసి "అబ్బే! నాకు తెల్దు! ఆ రాము" భయంతో తల్లి వెనక్కి నడవడానికి ప్రయత్నిస్తున్నాడు.

"ఏమిటండీ" మీ కేమన్నా మతిపోయిందా! ఏమిటి? లేకపోతే! మరేమిటండీ! ఆ రాముగాడు అర్ధోక్తిలోనే ఆపి గిరి వెనగ్గాతానే వెళ్ళింది.

"ఛీ!...నోర్ముయ్! నీవల్లే ఆ దొంగవెధవ అలా తయ్యారయ్యాడు, పాపం! రాము అన్యం పుణ్యంఎరుగని వాణ్ణి తీసుక వెళ్ళి జైల్లో పెట్టించాను. వాడిపుడు పాపం! ఎలాగున్నాడో? ఏమో? శంకరం హృదయం తల్లడిల్లి పోతూందిరాము కోసం, రామూనిగురించి ఆలోచించాడు. ఎలాగైనా వాణ్ణి విడిపించాలనే నిర్ణయించేసుకున్నాడు.

ఇంతలో మరలా అసలు విషయం గుర్తుకువచ్చి, ఏయ్ శాంతం! అసలు నీవద్దులే! అనిశాంతాన్ని అవతలకు నెట్టి, గిరి వంటి మీద ఓచురక అతికించి "ఏరా! నిజం చెప్పు లేకుంటే ఈ రోజున నీతాటవలిచేస్తా! జాగ్రత్త" గుడ్డురుముతో ఇంకో టె తగిలించాడు.

"బాబోయ్! అమ్మో! నేచచ్చిపోతున్నా!"





మీకు తెలుసా? మీరు ధరించియున్నది.

సి. టెక్స్

బనియన్లని?

లేనిచో, నేడే "సి. టెక్స్" బనియన్లను కొని ధరించండి.

అవి:- చక్కని అల్లిక - సరైన కొలత, దీర్ఘకాల మన్నిక, ధరించితే హాయి నిచ్చును.

: తయారించువారు :

Grams: CEETEX Phone: 21290

CHOWDAMBIKAI KNITTING CO.,

KAMARAJ ROAD : : TIRUPUR - 638604

నే...తియ్య...లే...వురేయ్! చెప్పవా? నీ విలా ఎందుకు చెప్తావు! అనంటూ దయాదాక్షిణ్యం లేకుండా శంకరం గిరీని మోదడం ప్రారంభించాడు.

"అమ్మోయ్! ఇలారావే! బాబోయ్! నాయనోయ్! నేచచ్చిపోతున్నా కొట్టకు కొట్టకు నాయనోయో" గిరిపెట్తూన్న పెడబొబ్బలు ఆకాశానంటుతున్నాయ్!

"అమ్మో! నాకొడుకో! ఏమండీ!" అని మతి చెడిందానిలా కాంతమ్మ గోల.

"ఊఁ చెప్పు చెప్పు! లేకుంటే పోలీసులకప్ప చెపుతా!" మరింకోటివ్వడానికి చెయ్యెత్తాడు.

గిరి ఆదెబ్బలను తాళలేక అసలు విషయమంతా చెప్పాడు.

నీలకంఠం మోసం చేసిన విషయంగూడా ఏడుస్తూనే చెప్పాడు. రామూ మీద ద్వేషం వలన రామూని ఇంటి నుండి వెళ్ళగొట్టడానికే నేనిలాచేశానని గూడా చెప్పాడు.

కాంతమ్మ నిశ్చేష్టురాలై ముక్కుమీద వ్రేలువేసుకొని వుండగా శంకరం జేబులోంచి తన వాచీతీసి కాంతమ్మకు చూపించి దాన్ని చేతికిపెట్టుకుని, దాన్ని తాను ఎలాసంపాదించిందీ అంతా పూసగ్రుచ్చినట్లు చెప్పాడు.

గిరి ఏడుస్తూనే ఆవాచీ చూశాడు అది తనకళ్ళకు వ్రేలాడుతోన్న త్రాచుపాములాగే వుంది. గుడ్లనిండా నీరు కుక్కుకొని, వెక్కిళ్ళు ప్రారంభిస్తున్నాడు గిరి.

"ఏమండీ! మరైతే! ఆ రాము పాపం! అన్యాయంగా" కాంతమ్మకు మాటలు పెగిలిరాలేదు, అతని మీద ప్రేమాను రాగాలుజనించి, లోపలున్న కోపోద్రేకాలను జయించి ఆమెనోటమాటను పెగిలిరానేయలేదు,

"వాణ్ణిరేపే వెళ్ళి సాధ్యమైతే విడుదల చేయించి తీసుకవస్తాను."

"మరి రేపు పండుగకదండీ" ఆమె కనుకొనుకల్లో నీళ్ళనిలిచాయి. శంకరం అది గ్రహించాడు. అతని తెలికను దోయిలో గూడా భాష్పకణాలు నిలిచాయనే విషయం కాంతమ్మగ్రహించింది.

"పండుగేమిటే పండుగ! వాడితోనే పోయిందంతా వాణ్ణి తీసుకవచ్చింతర్వాత ఎల్లుండి చేసుకుందా మూలే అంతకి కాక పోతే!"

గిరికి దుఃఖం పెల్లుబికివస్తోంది. ఆవరకంతా రామూ మీదున్న దురభిప్రాయం తొలగింది. సధభిప్రాయం కల్గింది. తన చెడుస్నేహితులనందర్నీ తిట్టుకున్నాడు మనస్సులో, ఇకనుంచి బాగాచదవాలని తనదుష్టస్నేహితులతో స్నేహం చేయగూడదనీ, రామూని తనసోదరుడిలాగా చూడాలని నిశ్చయించుకున్నాడు. ఇలా నిశ్చయించుకొంటుండగానే అప్పటివరకు తన కనుకొలుకుల్లో ఏదరిదోచకనుడులు తిరుగుతూన్న భాష్ప బిందువులు నేలనురాలాయ్ జల! జలా! గిరిలో పరివర్తన కల్గింది.

నాన్నా! నన్ను క్షమించునాన్నా!

అమ్మా! నేను తెలియక తప్పుచేశాను. నన్ను క్షమించండమ్మా! అని తన తల్లిని కౌగలించుకొని వెక్కివెక్కి ఏడ్చేశాడు గిరి.

అపుడు శంకర్రావు. కాంతమ్మల హృదయం ద్రవించింది. మంచులా తనకొడుకులో పరివర్తన కల్గినందుకు చాలా సంతోషించారు.

కాంతమ్మ! గిరి! అంటూనే గట్టిగా వాటేసుకుంది. గిరిని తనకు తెలియని మాతృప్రేమతో.

వాళ్ళిద్దరూ అలా ఎంసేపున్నారో తెలియదు. శంకరం కాంతమ్మ దగ్గరనుండి గిరీని తీసుకుని తనగుండెలకు హత్తుకుని, తలనిమురుకూ, నుదిటిపై ముద్దు పెట్టుకొని, "నా గిరి మంచివాడు" అని ఆనేంతవకూ ఈ లోకం లోకి రాలేదు.

ఆరోజే సంక్రాంతి! అంతటా పర్వదినం కానీ! గానీ! శంకరానికి మాత్రం అది మామూలు రోజులా గూడాలేదు. అతనిలో మునుపటికళా కాంతులు లేవు ఏదో అతనికే తెలియదు ఆవేదనా! ఆశంక! అతని ముఖ కవళికల్లో కదలాడుతున్నాయ్.

రామూకి ద్రోహంచేశాననే బాధ, లక్ష్మమ్మమాట నిలబెట్టుకో లేకపోగా పైగా మోసం చేశాననే శిక్ష తప్ప మరింకే ఆలోచనాలేదు. ఎలాగైతేనేం శంకర్రావు బాలనేరస్థుల జైలు సూపరింటెండెంటును కల్సుకుని రామూని గురించి అడిగాడు. రామూ ఏ తప్పిదమూ చేయలేదనీ, అతను నిర్దోషి అని, అతన్ని తప్పక విడుదల చేయవల్సిందనీ అసలు జరిగిన విషయమంతా తు. చ. తప్పకుండా చెప్పాడు! ఆత్రంగా!

విషయాన్ని అవగాహన చేసుకున్న జైలు సూపరిం

టెండెంటు పాత రికార్డునంతా తీసిచూశాడు. మరలా శంకర్రావుని నిశ్చేష్టుడై! నిరుత్తరుడై చూడ్డం మొదలెట్టాడు.

"ఏమండీ! అలాచూస్తారేం? రామూని విడుదల చెయ్యరా? అవకాశంలేదా? కావాలంటే అసలు దొంగ నాకొడుకని జైల్లో వెయ్యండి! రామూని విడుదల చెయ్యండి! ఎంత ఖర్చు అయినా భరిస్తాను. ఈ రోజు పండుగ వాణ్ణి ఇంటికి తీసుకవెళ్ళి పండుగ జరుపుకుంటాము" ఏమండీ!

"మీకు ఆ అబ్బాయి ఏమవుతాడు?" సూపరింటెండెంటు సావధానంగానే అడిగాడు.

"ఏమనిచెప్పాలో శంకరానికి తోచలేదు. జైల్లో పెట్టేటపుడు ఒక దొంగగా వీరికి అప్పగించాడుగాని, తనకు రామూకున్న సంబంధం చెప్పలేదు. తనకొడుకని చెప్పగలడా?" ఏమీతోచకనే ఇలా అన్నాడు.

"ఏమైతేనేం? రామూని విడుదల చెయ్యండి. రామూ నిర్దోషి. కావాలంటే అన్నిసాక్ష్యాధారాలతోటీ నిరూపించుకుంటాను. ఇందుకు నాకేదైనా శిక్ష విధించండి.


మీ కెంతైనా ఋణపడుతాను రామూ! శిక్షార్హుడు కాదు నిర్దోషి...బాబూ రామూ నిర్దోషి...వెర్రిగా అన్నాడు శంకరం, మాటల్లో ఆవేదననూ, ఆవేగమునూ, గమనించకపోలేదు, అతని ముఖంలో అపుడు తొణికిసలాడుతున్న దీనత్వాన్ని, అతనికళ్ళల్లో అపుడు జీరాడుతోన్న అనిశ్చితత్వను, కంఠంలోంచి సరిగా మాట పెగిలిరానివ్వలేం గుర, గుర, శబ్దాన్ని, దుఃఖాన్ని, సూపరింటెండెంటు గమనించక పోలేదు...అతని కనుకొనుకల్లో నిలిచిన కన్నీరు. క్రిందకుజారడానికి ఇంకా కొద్దిక్షణం మాత్రమే వుందని గూడా గ్రహించాడు.

అప్పటి శంకర్రావు దీనపరిస్థితి పరికిస్తే...ఆ జైలు సూపరింటెండెంటుకే కాదు, కఠోరకసాయివాడి కఠిన గుండైనా, ఎండవేడిమి కలిగే వెన్నముద్దలా కరిగిపోవలసిందే...కరుగని కఠిన శిలలైనా స్వేన్న మైపోవలసిందే! అపుడు ఇనుముసైతం, వెన్నలా కరిగి పాదరసంలాపారి పోవల్సిందే. అంతటి దైన్యస్థితికి దిగ జారిపోయాడు పాపం, శంకర్రావపుడు.

"ఏమండీ! మీస్థితి నేను బాగా అర్థం చేసుకున్నాను ఇక్కడ మీరన్నట్లు శిక్షమీకు ఎవరూ వేయరు...ఆ భగవంతుడే... అన్నింటికీ కర్త ఏమిచేసినా ఆయన చేయవల్సిందే...రాము...ఎపుడో విడుదల అయ్యాడు ఆయనే విడుదలచేశాడు.

"ఆ! రాము విడుదల అయ్యాడా? ... ఎవరు విడుదల చేశారు?...ఇపుడు, నారాము ఎక్కడున్నాడు శంకర్రావు కళ్ళింత చేసి, సంతోష సంభ్రమాశ్చర్యాలతో అడిగాడు.

"మీకు ఎలాచెప్తే! అర్థమౌతుందీ నాకు అవగాహ



★

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స వారి "సూర్య చంద్రులు" చిత్రంలో ప్రవీణ.

★

నకావడం లేదు...రాము ఇక్కడినుండేకాదు... ఈ పాపిష్టి కాదు, ఈ గుడ్డిలోకాన్నుంచే ఎపుడో విడుదల అయ్యాడు.

...ఆ భగవంతుడే రామూని విడుదల చేశాడు... ఇపుడాతని సాన్నిధ్యంలోనే హాయిగా వున్నాడు.”... సూపరింటెండెంటు నిశ్చల విద్వేగ చిత్తుడై సావధానంగా అన్నాడు.

“హా! ఏమంటున్నారు? రామూ విషయమేనా? నా రామూ విషయమేనా? ... నో! నో! అలా జరగడానికి వీలు లేదు...మీ రికార్డు సరిగ్గా చూడండి!... మీరిపుడు చెప్పిందంతా అబద్ధమని చెప్పండిసార్!... నేనిపుడు విన్నదంతా నిజంకాదని అబద్ధమని ఒక్కసారి చెప్పండి.”

శంకర్రావు మాటలు తడబడుతున్నాయి! జహ్వాత వారింది. దానిమూలంగా మాటలు సరిగ్గా పెగిలిరావడం లేదు. అతనిలో ఆవేదనా! ఆవేగమూ హెచ్చింది. భయం...ఏదో తనకు తెలియని స్థితికలుగుతోంది.

సూపరింటెండెంటు తన రుమాలుతో కళ్ళు వద్దుకుని మరలా ఇలా చెప్పడం ప్రారంభించాడు. “అవును! ఆ రామూ, మీ రామే!...ఒక నాల్గురోజుల క్రితమే! చ...ని...పో...యా...డు...మీకు కబురు పంపుదామనుకున్నాము గానీ, మీరువాడికి ఏమీకారని మీరానాడు చెప్పారు. అయినా మాకు తెలిసిందిది... వాడు ఒక అనాథబాలుడని ... మీకు కబురు చేసి లాభంలేదనిపించింది. మేమే వాడి అంత్యక్రియలు జరిపించాం. కానీ! రాము చనిపోకముందు “బాబూ! నేను నిర్దోషి” అని ప్రతిరోజూ కలవరిస్తూండేవాడు...ఆ రోజూ అలాగే కలవరిస్తూనే కన్నుమూశాడు. పాపం!” అంటూ ఆయన ఇంకేమేమో చెప్పుక పోతూనేవున్నాడు. గానీ శంకర్రావు మాత్రం అతని మాటలు వినేస్థితిలో లేడు. శంకరానికి ప్రపంచమంతా అంధకార బంధురమైనట్లుగావుంది. తాను నిలుచున్న భూమిగుండ్రంగా తిరుగుతూన్నట్లుగా వుంది ... “అయ్యో! రామూ! నా రామూ!...” అని పెద్దగా అరుస్తూ, సూపరిండెంటును త్రోసుకుని, ... ఏడుస్తూ! ... నవ్వుతూ! నవ్వుతూ! ఏడుస్తూ!...తూలుతూ!...ఎక్కడికో మతిభ్రమించిన వాడిలా జుట్టుపీక్కుంటూ! ... గుండెబాదుకుంటూ ... రోదిస్తూ! ... పడుతూ!... లేస్తూ!...పరుగెత్తుకుంటూ బయటకు వెళ్ళాడు అంతే!

(సంపూర్ణం)

# ఎప్పటి పాఠాలప్పుడు

(పిల్లలపాట)

ఎప్పటి పాఠాలప్పుడు చదువక
రాజుసోమరిగ మారాడు.
వార్షిక పరీక్షలు రాగానే
బాగా చదువాలని తలచాడు.
రాత్రింబవళ్ళు చదువుట చేత
రాజారోగ్యం చెడిపోయె.
దవాఖానలో రాజును చేర్చి
తల్లిదండ్రులు తల్లడిల్లిరి.
పరీక్షలేమొ జరుగుచుండను
పాపం రాజు పడుకొనిఉండెను.
తరగతిలోన తప్పిపోయెను
తప్పును దెలసి కుమిలి ఏడ్చెను.
పరీక్షలందే బాగా చదువుట
మంచిదికాదు ఎవరికి.
ఎప్పటి పాఠాలప్పుడు చదివితే
ఎంతో మంచిది అందరికి.

రచన:
శ్రీ ఎర్రోజు సత్యం.

★

బాపూజీ జ్ఞాపకార్థం...



మనకు మిగిలింది.